రామ రామ ఉయ్యాలో.. రామనే సీతమ్మ ఉయ్యాలో..

జిల్లావ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తీరొక్కపూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు, చిన్నారులు ఆడిపాడారు. అమీన్‌పూర్ మున్సిపల్ కేంద్రంలోని పెద్దచెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.


పటాన్‌చెరు: అమీన్‌పూర్ బతుకమ్మ సంబరాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి


నారాయణఖేడ్ పంచగామ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కంగ్టి: జమ్గి(కే) గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సంగారెడ్డి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జహీరాబాద్ టౌన్: విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న రవికిరణ్ సర్వంతి దంపతులు


పటాన్‌చెరు: బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు


సంగారెడ్డి: బతుకమ్మల నిమజ్జనం


జహీరాబాద్ టౌన్: హౌసింగ్ బోర్డు కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రామచంద్రాపురం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఝరాసంగం: బతుకమ్మ వేడుకల్లో మహిళలు


సంగారెడ్డి: బతుకమ్మతో సెల్ఫీ దిగుతున్న యువతులు


వట్‌పల్లి: రాంసాన్‌పల్లిలో..


పటాన్‌చెరు టౌన్: ఇస్నాపూర్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

దేశానికే తెలంగాణ రోల్‌మోడల్

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): సీఎం కేసీఆర్ పాలనలో దేశానికే తెలంగాణ రోల్‌మాడల్‌గా నిలిచిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలకు చెందిన బీజేపీ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరో అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్‌లు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాములుయాదవ్, పరమేశ్వర్, సుధాకర్ పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డికే మా మద్దతు

పటాన్‌చెరు: ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని పటాన్‌చెరు పట్టణానికి చెందిన అక్కన్ వంశస్తులు ఆదివారం ఏకగ్రీవంగా ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


అక్కన్‌వంశస్తులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

'చింతా ప్రభాకర్‌కే మా మద్దతు'

సంగారెడ్డి: సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే తమ మద్దతు ఉంటుందని పట్టణంలోని 38వ వార్డు యువకులు ఆదివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. కౌన్సిలర్ తాబసుమ్ యాకూబ్‌అలీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనార్టీ నాయకుల సమావేశానికి చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను వార్డు వాసులు ఘనంగా సన్మానించారు. పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మైనార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ అంజద్, కో ఆప్షన్ నంబర్ షకీల్, మసూద్, యూనిస్, జలెందర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): మండల పరిధిలోని సూరారం, మాచిరెడ్డిపల్లి, మద్దికుంట గ్రామాలకు చెందిన పలువురు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వెల్టూర్ గ్రామానికి చెందిన పలువురు మైనార్టీలు చింతా ప్రభాకర్‌కు మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, నాయకులు ఆరిఫ్, యాదయ్య, లక్ష్మారెడ్డి, పాండునాయక్ పాల్గొన్నారు.

మద్దతు ప్రకటించిన మనబిన్ ఫౌండేషన్

సదాశివపేట(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మనబిన్ పౌండేషన్ తరపున మద్దతు ప్రకటిస్తున్నట్లు టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు కొత్తగొల్ల సత్తయ్యయాదవ్ తెలిపారు. కౌన్సిలర్ ఇలియాజ్‌షరిఫ్, మనబిన్

'బీజేపీ అభ్యర్థి ప్రకటనపై అసంతృప్తిగా ఉన్నాం'

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనపై అసంతృప్తిగా ఉన్నామని ఆ పార్టీ నియోజకవర్గ బీజేపీ మండలాల, మున్సిపాలిటీల అధ్యక్షులు తెలిపారు. మండలంలోని ముత్తంగి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, మంచి ప్రజాదారణ ఉన్న పేరున్న శ్రీకాంత్‌గౌడ్‌కు టికెట్ ఇచ్చే విషయంపై పార్టీ అధిష్టానం పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో పటాన్‌చెరు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దేవేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్‌రెడ్డి, పటాన్‌చెరు మండల అధ్యక్షుడు కావలి వీరేశం, పటాన్‌చెరు 113 డివిజన్ అధ్యక్షుడు నాగరాజుయాదవ్, రామచంద్రపురం 112 డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్, భారతినగర్ 111 డివిజన్ అధ్యక్షుడు మన్నె శ్రీకాంత్, తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు కోటి శంకర్, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్‌గౌడ్, గుమ్మడిదల మండల అధ్యక్షుడు చింతల యాదగిరి, వివిధ మోర్చాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి..

జహీరాబాద్ టౌన్: నియోజకవర్గం బీఎస్పీ మాజీ ఇన్‌చార్జి పద్మారావు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, ఎంజీ రాములు, హన్మంత్‌రావు, మురళీకృష్ణగౌడ్ పాల్గొన్నారు. పౌండేషన్ సభ్యులు మునిపల్లి రమేష్, గొంగ్లూరి ప్రభు, ఉస్మాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పైనే ప్రజలకు విశ్వాసం

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో విశ్వాసం ఉందని ఆ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, నాయకులు కరుణాకర్, శ్రీనివాస్, వెంకటేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాణిక్యంగౌడ్

వట్‌పల్లి(అందోల్): అందోల్ మండల పరిధిలోని తాలెల్మ గ్రామ మాజీ సర్పంచ్ మాణిక్యంగౌడ్‌తో పాటు పలువురు ఆదివారం మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

బీజేపీకి ముంతాజ్ రాజీనామా


ముంతాజ్

నారాయణఖేడ్: ఖేడ్‌కు చెందిన బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముంతాజ్ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అనుసరిస్తున్న విధానాలు నచ్చకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీజేపీ 52 మందితో అభ్యర్థుల జాబితా ప్రకటించగా అందులో ఖేడ్‌కు సంబంధించిన ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించకపోవడం, సంగప్పకు అభ్యర్థిగా ప్రకటించనున్నారనే ప్రచారంతో మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

భక్తిమార్గంలో నడుచుకోవాలి

కల్హేర్(నారాయణఖేడ్): గిరిపుత్రులు భక్తిమార్గంలో నడుచుకోవాలని కోండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహరాజ్ హితబోధ చేశారు. నిజాంపేట మండలంలోని బల్కంచెల్క తండా (భక్తిధాం తండా)లో ఆదివారం గిరిజనులు భవానీమాత దీక్షలు విరమణ చేశారు. తండాలోని విశ్వపాళిని భవానీ సమేత సేవాలాల్ మహరాజ్ మహ మందిరంలో ధర్మకర్త, మేడ్చల్ జిల్లా రవాణశాఖ అధికారి కిషన్‌లలిత దంపతుల ఆధ్వర్యంలో 41 రోజుల దీక్షలు విరమణ చేశారు. కార్యక్రమంలో గిరిజన ప్రముఖులు రాములు, శంకర్, సవాయ్‌సింగ్, మన్మోహన్‌నాయక్, కిషన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నేతలు ఆదివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సొంతంగా ప్రకటించిన నవరత్నాల హామీలను కరపత్రాల ద్వారా ఓటర్లకు వివరించారు. జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హుస్సేన్ పాల్గొన్నారు.

పాదయాత్ర ప్రారంభం

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని భవానమ్మపల్లిలోని తుల్జ భవానీ మాత మందిరం వరకు భక్తులు ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. భవానీ భక్తులు ప్రతి సంవత్సరం దసరా పండగకు ముందు జహీరాబాద్ పట్టణం నుంచి భవానమ్మపల్లి వరకు 13వసారి పాదయాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో భవానీ భక్తులు, ప్రజాప్రతినిధులు కొండపురం నర్సింలు, ఎంజీ రాములు, శ్రీనివాస్ గొల్ల, పెద్దగొల్ల నారాయణ, గొటిగార్‌పల్లి నారాయణ, విశ్వనాథ్ యాదవ్, గోపాల్ న్యాయవాది, ఆనందీశ్వర్ వడ్డి, గుంజెట్టి విశ్వనాథ్, ఇటికెపల్లి సురేష్ పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం


పీతాంబర్‌శెట్టి

పటాన్‌చెరు టౌన్: యువకుడు అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీసుస్టేషన్‌లో పరిధిలోని చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని జేపీ కాలనీకి చెందిన పీతాంబర్ శెట్టి(27) ఈ నెల 20న తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పీతాంబర్ శెట్టి కుటుంబసభ్యులు పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విస్తృత ప్రచారం చేయండి

పటాన్‌చెరు టౌన్: కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం చేయాలని పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి సమయ పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులను నిషేధించాలి

సదాశివపేట(సంగారెడ్డి): ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోని బెల్టుషాపులను పూర్తిగా నిషేధించాలని సంగారెడ్డి నియోజకవర్గ తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొడ్ల వెంకట్ అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో దొడ్ల వెంకట్‌ను నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని బెల్టుషాపుల ద్వారా అధికార పార్టీ ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందునా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్వరాజ్‌పాటిల్, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు ఖట్కం వీరేష్ గుప్తా, నాయకులు బ్రహ్మాజీ, ఎర్రోళ్ల రమేష్, నరడి రవి పాల్గొన్నారు.

ఖేడ్‌కు చేరిన ఎన్నికల సామగ్రి

నారాయణఖేడ్: ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామగ్రి ఆదివారం నారాయణఖేడ్‌కు చేరింది. ప్రత్యేక వాహనంలో పంపించిన 296 ఈవీఎంలతో పాటు 400 వీవీ ప్యాట్‌లను ఖేడ్ ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. వివిధ పార్టీల ప్రతినిధులు పరమేశ్వర్, తాహెర్ అలీ, మారుతిరెడ్డి, అశోక్ తదితరుల సమక్షంలో ఈఆర్వో వెంకటేష్ స్ట్రాంగ్‌రూంకు తాళాలు వేసి సీలు వేశారు. తహశీల్దార్ దేవిదాస్, ఆర్‌ఐ శ్యాంరావు, ఎన్నికల టీం అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మునిపల్లి(అందోల్): మండలంలోని బుస్సారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఉపముఖ్య మంత్రి దామోదర రాజనర్సింహా సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హుస్సెళ్లి చెక్ పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న 42 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు హద్నూర్ ఎస్‌ఐ రామానాయుడు తెలిపారు. సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా కర్నాటక నుంచి వస్తున్న ఆటోలో మద్యం బాటిళ్లు లభించినట్లు వాటిని తరలిస్తున్న వ్యక్తులు పరారయ్యారని ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.